క్లుప్తంగా

పార్టీ కార్యాలయ పనుల పరిశీలన



బచ్చన్నపేట: మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ పనులను ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి గురువారం పరిశీలించారు. నేడు (శుక్రవారం) మండల కేంద్రంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు, రైతుబంధు సమితి అధ్యక్షుడు, నాయకులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి, మండల అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, మండల యూత్ అధ్యక్షులు వద్దెపల్లి ఉపేందర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు షబ్బీర్, ఎంపీటీసీ వేణుగోపాల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక



జనగామ: జనగామకు చెందిన కల్నల్, డాక్టర్ మాచర్ల భిక్షపతితో పాటు జిల్లాలోని ముదిరాజ్ నాయకులు బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీలో చేరారు. గురువారం హైదరాబాద్ నాంపల్లి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్, కేంద్రం మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ సమక్షంలో భిక్షపతి ముదిరాజ్ 12 మండలాల నుంచి వచ్చిన కులస్తులతో బీజేపీలో చేరగా, కండువా కప్పి వారు స్వాగతించారు.

సన్మానం



జనగామ రూరల్: మత్స్య శాఖ పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్‌గా నూతనంగా ఎన్నికైన నిమ్మల స్వామిని గురువారం జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో జెడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అభినందించి సన్మానించారు. ఎంపీపీ మేకల కళింగరాజు, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్‌రెడ్డి, మండల కార్యదర్శి ఎడ్ల శ్రీను సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు..

వెంకిర్యాల ప్రాథమిక పాఠశాల హెచ్ఎం దూడల రమేష్ ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్నారు. కాగా, గురువారం పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు చేపట్టారు. పాఠశాల చైర్మన్ అశోక్, హెచ్ఎం విష్ణు తదితరులు పాల్గొన్నారు.

తమ్మడపల్లిలో..

జఫర్‌గఢ్: తమ్మడపల్లి (ఐ) పాఠశాల టీచర్ రొండ్ల స్వప్న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు పొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను గురువారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. హెచ్ఎం శాంతికుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నియామకం



వెంకన్న

పాలకుర్తి: గౌడజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మల్లంపల్లికి చెందిన పోశాల వెంకన్న నియమితులయ్యారు. గురువారం సంఘం సిల్వర్‌జూబ్లీ ఉత్సవాల్లో ఈ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ గౌడ జనుల హక్కుల కోసం ఎంతో పోరాటం చేస్తానని తెలిపారు.

ఆర్థికసాయం

చిల్పూరు: లింగంపల్లికి చెందిన గౌడుగు వెంకటేష్ అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా మాజీ సర్పంచ్ చిట్టిమల్ల శ్యాంప్రసాద్ కుమారుడు గణేష్ గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. మామిడాల బాలరాజు, ఊరడి రాజు, నరసింహులు, కొత్తూరి రాజు, చాతెల్లి రవీందర్, రజాక్ ఉన్నారు.

స్నేహితుడి కుటుంబానికి..



జఫర్‌గఢ్: మండలంలోని తిడుగు గ్రామానికి చెందిన తాటికాయల బాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న 2004–05 బ్యాచ్ మిత్రులు రూ.63 వేలు స్నేహితుడి కుమారుడి పేర ఫిక్స్ డిపాజిట్ చేసి కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. సుధాకర్, రాజబాబు, కుమారస్వామి, రంజిత్, సునీల్ పాల్గొన్నారు.

ముందస్తు బతుకమ్మ సంబురాలు



జనగామ రూరల్: సెయింట్ పాల్స్‌లో..



జనగామ రూరల్: సెయింట్ మేరీస్‌లో..



జనగామ రూరల్: విద్యాభారతి కాన్సెప్ట్ స్కూల్‌లో..



లింగాలఘణపురం: కళ్లెం ఉన్నత పాఠశాలలో..

జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో గురువారం ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలకు సెలవుల నేపథ్యంలో ముందస్తుగానే విద్యార్థులు, ఉపాధ్యాయులంతా ఆటలు ఆడి, పాటలు పాడి సందడి చేశారు.

-సాక్షి నెట్‌వర్క్



పాలకుర్తి: ఈరవెన్ను ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబురాల్లో టీచర్లు, విద్యార్థినులు



నర్మెట: వెల్దండ ఉన్నత పాఠశాలలో..



చిల్పూరు: విద్యార్థులతో బతుకమ్మ ఆడిస్తున్న టీచర్ శ్రీదేవి



జనగామ రూరల్: నెహ్రూ పార్క్‌లోని సెయింట్ మేరీస్‌లో..



కొడకండ్ల: ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో..



నర్మెట: గుంటూర్‌పల్లి ఆర్‌సీఎం పాఠశాలలో..



జనగామ రూరల్: ఆర్యభట్టలో బతుకమ్మలతో విద్యార్థులు



దేవరుప్పుల: ధర్మాపురం పాఠశాలలో..



బచ్చన్నపేటలో..



జనగామ రూరల్: స్టేషన్ రోడ్డు హైస్కూల్‌లో..



జనగామ రూరల్: శ్రీఅరబిందో పాఠశాలలో..

బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి

కొడకండ్ల: తెలంగాణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు రాష్ట్రంలో బీఆర్ఎస్ నియంతృత్వ పాలనకు చరమగీతం పాడేందుకోసం ప్రజలు సంసిద్ధులై ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను కార్యకర్తలు గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను చైతన్య పర్చాలని కోరారు. రానున్న ఎన్నికల్లో పాలకుర్తిలో బీజేపీ జెండా ఎగరేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. ఉపేందర్, కోటేశ్వర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, హరిబాబు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

చిల్పూరు: గ్రామ స్థాయిలో నిర్వహించే క్రీడల్లో రాణించి క్రీడాకారులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎస్సై వినయ్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని రాజవరంలో బుల్స్ యూత్ ఆధ్వర్యంలో రాజవరం ప్రీమియర్ లీగ్ (ఆర్‌పీఎల్) సీజన్ క్రికెట్ పోటీలను ఏర్పాటు చేయగా క్రీడాకరులతో కలిసి ఎస్సై క్రికెట్ ఆడారు. శ్రీను, ప్రశాంత్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా బొడ్డెమ్మ వేడుకలు



జనగామ పట్టణంలో బొడ్డెమ్మ పండగ వేడుకలను చిన్నారులు వాడవాడలా భక్తిశ్రద్ధలు, కోలాహలం మధ్య జరుపుకుంటున్నారు. రేపటితో బొడ్డెమ్మ వేడుకలు ముగియనుండగా, 14 నుంచి చిన్న బతుకమ్మ పండగ ప్రారంభం కానుంది.

– జనగామ

ఉద్యమాలే ఊపిరిగా సీపీఎం పోరాటాలు



మాట్లాడుతున్న రాజు

లింగాలఘణపురం: ప్రజా ఉద్యమాలే ఊపిరిగా సీపీఎం అనునిత్యం పోరాడుతుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి రాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలో మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో సీపీఎం పార్టీ సూత్రబద్ధమైన రాజకీయ వైఖరితో పాలక వర్గాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుతుందన్నారు. రాజకీయ శిక్షణ తరగతులతో పార్టీ శ్రేణుల్లో చైతన్యం నింపుతుందని అన్నారు. సీపీఎం ఉద్యమ చరిత్రను జిల్లా కార్యవర్గ సభ్యుడు చందునాయక్ బోధించగా, మతోన్మాద ప్రమాదంపై మరో జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సాంబరాజు యాదగిరి వివరించారు. కార్యక్రమంలో సీపీఎం మండల బాధ్యుడు తూటి దేవదానం, మండల కమిటీ సభ్యుడు గోసంగి శంకరయ్య, మబ్బు ఉప్పలయ్య, నాయకులు రమేష్, శ్రీనువాసు పాల్గొన్నారు.

వేతనాల విషయంలో ఆందోళన చెందొద్దు

చిల్పూరు: జీపీ సిబ్బంది వేతనాల విషయంలో ఆందోళన చెందొద్దని ఎంపీఓ మధుసూదన్ అన్నారు. మండలంలోని మల్కాపూర్‌లో గురువారం గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది తమకు వేతనాలు మంజూరు చేయాలని నిరసన చేపట్టారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి పన్నీరు మధుసూదన్.. సర్పంచ్ కొంగరిరవి, ఉప సర్పంచ్ వంశీ, ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీఓకు తెలియజేశారు. వెంటనే ఎంపీఓ, సర్పంచ్ గ్రామ పంచాయతీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో జీపీ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని వేతనాల విషయంలో ఎలాంటి ఆందోళన చెందొద్దని అన్నారు. కార్యక్రమంలో లింగారెడ్డి, కోమళ, వెంకటస్వామి, కుమార్, ఎల్లయ్య, రేణుక, ఎమేల్య, లక్ష్మి, మల్లేషం, సురేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపులను నియంత్రించాలి

పాలకుర్తి: గ్రామాల్లో పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన బెల్టు షాపులను నియంత్రించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారపు రమేష్ అన్నారు. గురువారం పాలకుర్తిలో వీరనారి చాకలి ఐలమ్మ స్మారక భవనంలో సోమ సత్యం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఎక్సైజ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో బెల్ట్‌షాపుల యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. నాయకులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, ముస్కు ఇంద్రారెడ్డి, బెల్లి సంపత్ పాల్గొన్నారు.

విచ్చలవిడిగా..

జఫర్‌గఢ్: గ్రామాల్లో విచ్చలవిడిగా వెలిసిన బెల్ట్ షాపులను తొలగించాలని సీపీఎం మండల కార్యదర్శి రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బెల్ట్ షాపులను అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం దారుణమన్నారు. వైన్‌షాపుల యజమానులు ఎక్కువ మద్యాన్ని బెల్టుషాపులకే విక్రయిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి బెల్టుషాపులను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. నాయకులు కాట సుధాకర్, నల్లతీగల శ్రీనివాస్, ఎస్‌కె ఎక్బాల్, సిద్దం సోమయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే టికెట్‌కు చింతకింది శ్రీహరి దరఖాస్తు



దరఖాస్తు అందజేస్తున్న శ్రీహరి

దేవరుప్పుల : పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్నికల బరిలో నిలిచేందుకు వైఎస్సార్ టీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీహరి (మున్‌పహాడ్) హైదరాబాద్‌లోని లోటస్‌పాండ్‌లో ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిట్ట రాంరెడ్డికి గురువారం దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో నిజాం సర్కార్ పునరావృతం కాకుండా ఉండాలన్నా బీజేపీ మినహా అన్ని ప్రతిపక్షపార్టీలు ఏకం కావాల్సిన ఆవశ్యత ఉందన్నారు. కేసీఆర్‌ను ఓడించాలనే సంకల్పంతో వైఎస్ షర్మిల చర్చలు జరిపి విలీనం అవుదామన్నా కాంగ్రెస్ తిరస్కరించడం సరికాదన్నారు. కార్యక్రమంలో కొడకండ్ల మండల అధ్యక్షుడు గుగులోతు వెంకన్న, పాలకుర్తి మండల యూత్ అధ్యక్షుడు శ్రీను, గాంధీ పాల్గొన్నారు.

ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్



శ్రీనివాస్‌కు నియామకపత్రం అందజేస్తున్న గట్టయ్య తదితరులు

స్టేషన్‌ఘన్‌పూర్: ముదిరాజ్ మహాసభ ఘన్‌పూర్ మండల అధ్యక్షుడిగా మండలంలోని ఇప్పగూడేనికి చెందిన లింగనబోయిన శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య, మత్స్యసొసైటీ జిల్లా చీఫ్ ప్రమోటర్ నీల రాజు, జిల్లా డైరెక్టర్ బూర్ల శంకర్ ఆధ్వర్యంలో డివిజన్‌కేంద్రంలో గురువారం ముదిరాజ్ మహాసభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఘన్‌పూర్ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా లింగనబోయిన శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మునిగెల రాజు, ఉపాధ్యక్షులుగా పొన్నం నాగరాజు, అలుగు సమ్మయ్య, మారబోయిన రమేష్, కార్యదర్శులుగా కట్ల యాదగిరి, బోయిని ఎల్లయ్య, లింగనబోయిన నరేష్, కోశాధికారిగా నీల కుమార్, కార్యవర్గ సభ్యులుగా చిక్కుడు సమ్మయ్య, పిట్టల కుమారస్వామి, గట్టుమల్లు, రాజు, కుమారస్వామి తదితరులు ఎన్నికయ్యారు. మండల నూతన అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. అనంతరం గట్టయ్య ఆధ్వర్యంలో నీల రాజు, జిల్లా డైరెక్టర్‌ను, ఘన్‌పూర్ మండల నూతన కమిటీని సన్మానించారు. కార్యక్రమంలో గోనెల వెంకన్న , గోనెల రాజయ్య, ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా డైరెక్టర్లు వద్ది వెంకటయ్య, సంపత్, యాట రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టోల్ ప్లాజా వద్ద తనిఖీలు



రఘునాథపల్లి: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు నిఘా పెంచారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ ముమ్మరం చేశారు. గురువారం కోమళ్ల టోల్ ప్లాజా వద్ద జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో హన్మకొండ–హైదరాబాద్ వెళ్లే వాహనాలు, హైదరాబాద్ – హనుమకొండకు వెళ్లే వాహనాలను తనిఖీ చేశారు. రఘునాథపల్లి, చిల్పూరు, లింగాల ఘణపురం ఎస్సైలు చాగర్ల రఘుపతి, వినయ్‌కుమార్, ప్రవీణ్ పాల్గొన్నారు.

గెలిపించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా..

• ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి



సమావేశంలో మాట్లాడుతున్న కడియం

చిల్పూరు: 'వచ్చే ఎన్నికల్లో ఓటువేసి గెలిపించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా' అని బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. మండల పరిధి వంగాలపల్లిలో గురువారం మాజీ సర్పంచ్ భూక్య సుధాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల ఎన్నికల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. 'వంగాలపల్లి అంటే నాకు ఎంతో ఇష్టం. మిమ్ములను కోరేది ఒక్కటే.. ఈఎన్నికల్లో నాకు ఓటు వేయండి.. అందుకు బహుమతిగా గ్రామాన్ని మీరు అనుకున్న రీతిలో అభివృద్ధి చేసి చూపిస్తా' అని కడియం అన్నారు. గ్రామంలో ముఖ్యంగా సాగునీరు అందించేందుకు ఎత్తిపోతల ద్వారా చెరువును నీటితో నింపుతానని, అర్హులందరికీ పక్కా ఇళ్లు మంజూరు చేస్తానని అన్నారు. సమావేశంలో సర్పంచ్ ఆరూరి ప్రణీతప్రదీప్, ఎంపీపీ బొమ్మిశెట్టి సరితబాలరాజు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డి, నాయకులు గైరాజు, చిట్యాల దయాకర్, క్రాంతి కుమార్, అర్కాల ఎల్లయ్య, నూనె యాదగిరి. ఆరూరి దాసు, జయ, మట్యాడ దయాకర్, అర్కాల నాగేష్ పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతి కోసమే 'ఆరు గ్యారంటీ'లు



కొడకండ్ల: మాట్లాడుతున్న వెంగళరావు

కొడకండ్ల: పేదల అభ్యున్నతి కోసమే అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసేందు కోసం ఆరు గ్యారంటీలను రూపొందించిందని కాంగ్రెస్ నాయకులు వెంగళరావు, సురేష్‌నాయక్, ప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. 50 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందని, అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఇంటింటా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. సోమనర్సయ్య, రవిందర్, భిక్షపతి, మోహన్, మహేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

రఘునాథపల్లి: కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలపై కంచనపల్లిలో గురువారం పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు వడ్డెపల్లి జానీ, గ్రామపార్టీ అధ్యక్షుడు లోనె రవి, కొన్నె ప్రవీణ్, కొలిపాక మహేష్, చాగంటి పర్శి, కొడిశాట స్వామి, దైద జైరాజు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పాలి

జఫర్‌గఢ్: రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మండల ఇన్‌చార్జ్ వెంకటేశ్వర్‌రెడ్డి, పార్టీ జిల్లా నాయకుడు అన్నెబోయిన భిక్షపతి, పార్టీ మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య కోరారు. గురువారం ఆరు గ్యారంటీ పథకాలపై గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కృష్ణమూర్తి, సత్యనారాయణరెడ్డి, బాబు, అనిల్, ఎల్లయ్య, అశోక్, రడపాక డానియల్ తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు డప్పుల పంపిణీ



దప్పు కళాకారులతో బెలిదె వెంకన్న

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తానేదార్‌పల్లికి చెందిన 25 మంది దప్పు కళాకారులకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ రాష్ట ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్నగుప్తా ఆధ్వర్యంలో గురువారం ఉచితంగా డప్పులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డప్పు కళాకారుల కోరిక మేరకు డప్పులు అందించామని, భవిష్యత్‌లో ఏవిధమైన సాయం కావాలన్నా తోడుగా ఉంటానని భరోసా ఇచ్చారు. రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ పద్మారెడ్డి, సర్పంచ్ గాదె చంద్రయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ చందర్‌రెడ్డి, కంసాని రాజిరెడ్డి, కుమారస్వామి, రఘురాములు, పురుషోత్తమ్, కృష్ణంరాజు, శ్రీకాంత్, అనిల్‌యాదవ్ పాల్గొన్నారు.

బియ్యం అందజేత

పాలకుర్తి: గూడూరులో బైరుపాక రాములు ఇటీవలమృతి చెందాడు. కాగా గురువారం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. సూర్య ప్రకాశ్, ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి హరీష్ పాల్గొన్నారు.

విశ్వకర్మ యోజన నమోదు కేంద్రం ప్రారంభం

బచ్చన్నపేట: ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకాన్ని అర్హులు వినియోగించుకోవాలని బీజేపీ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ బళ్ల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని పోచన్నపేట గ్రామంలో విశ్వకర్మ యోజన నమోదు కేంద్రాన్ని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు.

వెల్దండలో..

నర్మెట: బీజేపీ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకం ఉచిత నమోదు కార్యక్రమాన్ని మండలకేంద్రంలోని వెల్దండలో శక్తికేంద్ర ఇన్‌చార్జ్ శాతెల్లి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజక వర్గ కన్వీనర్ బల్ల శ్రీనివాస్ మాట్లాడారు.

రైల్వే పట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి మృతి

జనగామ రూరల్: గుర్తు తెలియని రైలు ఢీకొట్టి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన జనగామ–వరంగల్ రైల్వే మార్గంలోని పెంబర్తి స్టేషన్ సమీపంలో గురువారం చోటు చేసుకుంది. పట్టాలపై మృతదేహాన్ని స్థానికులు గమనించి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. మృతుడు బ్లూకలర్ జీన్స్ ధరించాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

సంక్షిప్త సమాచారం

మద్యం అక్రమంగా విక్రయిస్తే చర్యలు

స్టేషన్‌ఘన్‌పూర్: గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా ఎవరైనా మద్యం అక్రమంగా అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ భాస్కర్‌రావు తెలిపారు. స్థానిక ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన నందున జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణప్రియ, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ప్రవీణ్ ఆదేశాల మేరకు ఘన్‌పూర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మండలాల్లో విస్తృత తనిఖీలు చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 100 లీటర్ల నాటుసారాయి, 200 కిలోల నల్లబెల్లం, పది లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు.

పరామర్శ

నర్మెట: మండలంలోని కన్నెబోయినగూడెం బీఆర్ఎస్ నాయకుడు నెల్లుట్ల పరశురాములు తండ్రి సత్తయ్య (65) అనారోగ్యంతో గురువారం మృతిచెందాడు. కాగా ఎమ్మెల్సీ, జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లారాజేశ్వర్‌రెడ్డి ఆదేశాలతో ప్రజాప్రతినిధులు, నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.

జమ, ఖర్చులను రికార్డుల్లో నమోదు చేయాలి

బచ్చన్నపేట: గ్రామాల్లో పన్నులు వసూలు చేసి జీపీ రికార్డుల్లో జమ, ఖర్చులను పంచాయతీ కార్యదర్శులు తప్పకుండా నమోదు చేయాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. గురువారం ఎంపీడీఓ బసిరెడ్డిపల్లిలో జీపీ రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

పాటల పుస్తకం ఆవిష్కరణ



బచ్చన్నపేట: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సేకరించి తయారు చేసిన బతుకమ్మ పాటల పుస్తకాన్ని ఆవిష్కరించినట్లు ప్రిన్సిపాల్ కృష్ణవేణి తెలిపారు. గురువారం పాఠశాల ఆవరణలో ఆమె మాట్లాడారు. పాఠశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థులు బతుకమ్మ పాటలను సేకరించారని చెప్పారు.